

గజ్వేల్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ శిరీషారాజు

## రైతు సంక్షేమానికి పెద్దపీట

గజ్వేల్, నవంబర్ 17: తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దిలాల్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి రైతులు ఆదుకున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించి ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరందించారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దివ్యాయాకర్‌రెడ్డి, నాయకులు వెంకటనర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం



గజ్వేల్ 17వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 17 : ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కొండపోచమ్మ డైరెక్టర్ గోళి సంతోష్‌గుప్తా, 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని 17వ వార్డు ఆఫీసర్స్ కాలనీ, 9వ వార్డులో కౌన్సిలర్లు మామిడి విద్యారాణి, గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేశ్, భాను, బాబు, భిక్షపతి, ప్రభాకర్, వేణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు లక్ష మెజార్టీ రావాలని ప్రత్యేక పూజలు



నర్సన్నపేటలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

మర్కూక్, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని నర్సన్నపేట గ్రామంలో దుర్గామాతకు మహిళలు కుంకుమార్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మా ఊరును సీఎం కేసీఆర్ దత్తత తీసుకొని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపారన్నారు. కేసీఆర్ భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే చీకటి రోజులే..

వర్గల్, నవంబర్ 17 : కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే చీకటి రోజులు మళ్లీ వస్తాయని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఆరోపించారు. శుక్రవారం మజీద్‌పల్లి, దండుపల్లి, బొర్రెగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు మేలు చేసిన కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

# చరిత్ర సృష్టించబోతున్న గజ్వేల్

- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసి గజ్వేల్ గౌరవాన్ని కాపాడుకుందాం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 230 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక
- వర్గల్ మండలం నుంచి 50 మంది..



గజ్వేల్‌లో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్‌అర్బన్,/కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 17 : తెలంగాణ తొలి సీఎం ఎవరంటే గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనే ప్రతిష్ట, గౌరవం ఉన్నదని, ఈ గౌరవాన్ని కాపాడుకోవాలని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలకు సూచించారు. శుక్రవారం గజ్వేల్ వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మండలం దుద్దెడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ముస్వామి, వెలికట్టకు చెందిన దత్తాత్రేయతోపాటు 230 మంది మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు మరో కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని, దక్షిణ భారతదేశంలో వరుసగా హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను గజ్వేల్ నుంచి అందించనున్నారని తెలిపారు. గజ్వేల్‌లో హార్టికల్చర్ యూనివర్సిటీ, ఫారెస్ట్ యూనివర్సిటీ, ఎడ్యుకేషనల్ హబ్‌లు ఏర్పాటయ్యాయని చెప్పారు. మండలానికో రెసిడెన్షియల్ పాఠశాల సీఎం కేసీఆర్ కృషితోనే వచ్చాయన్నారు. త్వరలో గజ్వేల్‌కు గొప్ప పరిశ్రమలు రాబోతున్నాయని, మొన్నటివరకు నీళ్లు, రైలుమార్గం లేకపోవడంతో పరిశ్రమలు రాలేదన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ చొరవతో పుష్కలంగా నీళ్లు, రైలుమార్గం ఏర్పాటు కావడంతో రూ.2 వేల కోట్ల పెట్టుబడితో వర్గల్ మండలం గౌరారంలో పెద్ద కంపెనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా 1500 మంది యువకులకు ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. వర్గల్ ప్రాంతంలోనే అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ పరిశ్రమ రానున్నదని, దీంతో చాలా మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ గజ్వేల్ అభ్యర్థి నర్సారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్ని గతుకుల రోడ్లు ఉండేవని, ఇప్పుడు అన్ని గ్రామాల్లో అద్భుతమైన రహదారులతో కేసీఆర్ గజ్వేల్ రూపురేఖలు మార్చివేశారన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసిన రోడ్లకు ఇంకెవరైనా ఎమ్మెల్యే అయితే గుంతల్లో డాంబర్ కూడా పోయరని, భవనాలకు సున్నం కూడా వేయలేరన్నారు. ఇన్నిరోజులు కేసీఆర్ అభివృద్ధి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అన్నీ గజ్వేల్‌కేనా..? అంటూ ప్రశ్నించారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారన్నారు. గజ్వేల్ ముద్దుబిడ్డ సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సీఎంను రాష్ట్రానికి అందించాలని కోరారు. ఇప్పుడు గజ్వేల్ గౌరవం పెరిగిందని, భూముల ధరలు కూడా పెరిగాయన్నారు. కేసీఆర్‌ను లక్షకు పైగా మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, దుద్దెడ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్, ఎంపీపీ ర్యాగల సుగుణాదుర్గయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, అనంతుల నరేందర్, మంగోలు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు..**

వర్గల్ మండలం సీతారాంపల్లి నుంచి 25, మీనాజీపేట నుంచి 15, మైలారం 10, నెంటూరు 10 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా యువత అధ్యక్షుడు నాగరాజు, జడ్పీటీసీ బాలుయాదవ్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్, దుద్దెడ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, నాయకులు పిల్లి నాగరాజు, అంబటి భానుచందర్, దోమల ఎల్లం, ఏగుర్ల వెంకటేశం, సురేందర్, రమేశ్, సీతారాజు, నర్సింహులు పాల్గొన్నారు.




గజ్వేల్ : బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## తెలంగాణ పునర్నిర్మాణం కేసీఆర్‌తోనే సాధ్యం

ములుగు, నవంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం ములుగు మం డలం చిన్న తిమ్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యురాలు బలిజ బాలమణి అంజిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలికి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువు దీరనున్నదని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ హరిబాబు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

**డాక్యుమెంటరీ లోగో ఆవిష్కరణ..**

తెలంగాణ సంక్షేమ పథకాలకు సంబంధించిన డాక్యుమెంటరీ లోగోను డీసీసీబీ డైరెక్టబర్ బట్టు అంజిరెడ్డి ఆవిష్కరించారు. మండల కేంద్రం ములుగులో అంజిరెడ్డి క్రియేషన్స్ పతాకంపై 'శపథం' పేరుతో చిత్రీకరించిన డాక్యుమెంటరీకి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ డాక్యుమెంటరీలో నటుడు అనిల్ మొగిలి ముఖ్య పాత్ర పోషించనున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు లింగారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి



చాట్లపల్లిలో పొన్నాలను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

జగదేవ్‌పూర్, నవంబర్ 17 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం చేర్యాలలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లనను పరిశీలించేందుకు వెళ్తూ మార్గమధ్యలో మండలంలోని చాట్లపల్లి గ్రామంలో పొన్నాల కాసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, కొమురవెల్లి, చేర్యాల, జగదేవ్‌పూర్ మండల నాయకులు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎగుర్ల కనకయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు అంజి, లింగం తదితరులు ఉన్నారు.

**పొన్నాల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక..**

చేర్యాల, నవంబర్17: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, చుంచనకోట సర్పంచ్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కు రాజీనామా చేసి పొన్నాల లక్ష్మయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలోఎంపీటీసీ శ్రీధర్, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.